నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ  సంపుటి: 3  సంచిక: 241  మంగళవారం, 24 డిసెంబర్, 2024  పేజీలు - 4  వెల : 3/-




# మాకో ఇల్లు కావాలి

- ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు
- ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.
- ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది
- బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది.
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు



హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ...



## జేపీసీకి జమిలి బిల్లు

- లోక్‌సభలో తీర్మానం ఆమోదం
- ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..
- ఉభయసభలు నిరవధిక వాయిదా
- పార్లమెంట్ గేటు వద్ద ఆందోళనలు, నిరసనలు చేపట్టరాదు
- స్పీకర్ ఓం బిర్లా



## కేటీఆర్‌కు భారీ ఊరట

- ఫార్ములా- ఈ కార్ రేసు.. హైకోర్టు సంచలన తీర్పు..
- వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయ్యొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చు
- ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు

హైదరాబాద్

ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు భారీ ఊరట లభించింది. వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయ్యొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 27కి వాయిదా వేస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఫార్ములా-ఈ కారు రేసు



## మానవ తప్పిదం వల్లే కూలిన చాపర్

- జనరల్ బిపిన్ రావత్ మృతిపై లోక్‌సభలో రిపోర్టు
- రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.
- ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది.

## ఫార్ములా - ఈ రేస్‌పై రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం

- కేటీఆర్‌పై పెట్టింది డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయింది
- రేసింగ్‌పై చర్చ జరపండి.. నిజానిజాలు ప్రజలకు తెలుస్తాయి.
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్

ఫార్ములా ఈ రేస్‌పై శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్ కుట్రలను ఎండగడుతూ.. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో .

# హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి

- ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవం
- అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
- ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుంది
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసు సక్రమమే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున దీనిపై




## మందిర్-మసీదు వివాదాలు పెరగడం ఆందోళనకరం

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్
- మన దేశం సామరస్యంగా ఉంటుందని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉంది
- చిరకాలంగా మనం సామరస్యంతో జీవిస్తున్నాం
- ప్రపంచానికి సామరస్య సందేశాన్ని అందించాలంటే అందుకు మనం ఆదర్శంగా నిలవాలి

# రణరంగంగా మారిన తెలంగాణ అసెంబ్లీ

- ఫార్ములా-ఈ కారు రేసు కేసు రచ్చ అసెంబ్లీలో సాగింది.
- భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా తెలంగాణ అసెంబ్లీలో రగడ
- ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ బీఆర్ఎస్ ఆందోళనకు దిగడంతో అధికార-విపక్షాల మధ్య యుద్ధం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే తమకు చెప్పు చూపించారని బీఆర్ఎస్..
- స్పీకర్‌పై దాడి చేశారంటూ కాంగ్రెస్ ఆందోళనలకు దిగాయి



హైదరాబాద్

రణరంగంగా మారింది తెలంగాణ అసెంబ్లీ. భూభారతి బిల్లుపై చర్చను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. పోడియం దగ్గర హరీష్‌రావు తోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు హంగామా సృష్టించడంతో అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. ఉదయం జరిగిన గొడవకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చాయి. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దూకుడు చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో తెలంగాణ అసెంబ్లీ రెండుసార్లు వాయిదా పడింది. సభ ప్రారంభం కావడంకావడమే ఆందోళనకు దిగింది బీఆర్ఎస్. ఫార్ములా ఈ-రేస్ అంశంపై మాట్లాడిన హరీష్‌రావు చర్చకు పట్టుబట్టారు. అయితే, గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాతే కేసు పెట్టారంటూ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అయినా, బీఆర్ఎస్ ఆందోళన కొనసాగడంతో సభను



## అలలపై ఇంజనీరింగ్ అద్భుతం

- అదిరిపోయే టెక్నాలజీతో వావ్ అనిపిస్తున్న దృశ్యం..!
- భారత్‌లో సముద్రంపై నిర్మించిన తొలి వంతెన పంబన్ బ్రిడ్జి.
- ఈ బ్రిడ్జిపై త్వరలోనే రైళ్ల రాకపోకలను ప్రారంభించేందుకు సర్కార్ ఏర్పాట్లు
- ఈ ప్రాజెక్టుకు రూ.550 కోట్లు ఖర్చవుతుందని అంచనా.
- ఆగస్టు 31 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యం

# గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం

**– 2025 సచివాలయాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు.**




పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో సోమవారం ప్రమాణ-2025 సచివాలయాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. గీతంలో ప్రతియేటా సాంకేతిక-సాహిత్య-నిర్వహణల మేలుకలయికగా నిర్వహించే మూడు రోజుల పండుగకు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక శిక్షణ, ఉపన్యాసాలు, పోటీలతో పాటు ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్, పలు యాజమాన్య మెళకువలను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.ప్రమాణ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ, నూతన సాంకేతికత మేళవింపుతో కార్యక్రమాలను ఎంపిక చేసి, ఇతర కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా వాటిని రూపొందించమని సూచించారు. రోబోటిక్స్, ఈ-యంత్ర, హ్యాకథాన్, డిజైన్ పోటీలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలను అత్యాధునిక సాంకేతికతతో ఉండేలా చూడాలన్నారు. ప్రచారం విద్యార్థులను ఆకర్షిస్తుందని ఎక్కువ మంది పాల్గొంటేనే మన ఉత్సవ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందని చెప్పారు. గీతం, హైదరాబాద్ లో ఉన్న ఏడు స్కూళ్ల (టెక్నాలజీ, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్, పబ్లిక్ పాలసీ) విద్యార్థులందరూ పెద్దయెత్తున పాల్గొనేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ సూచించారు. గత ఉత్సవాల కంటే ఈ ఏడాది ప్రమాణ-2025 మేటిగా ఉండేలా తీర్చిదిద్దమని ప్రమాణ నిర్వాహకుడు డాక్టర్ పి.త్రినాథరావు సలహా ఇచ్చారు.గీతం బీ-స్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు తదితరులు ప్రమాణ-2025 కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని, విజయవంతం కావాలని అభిలషించారు.

# సంగారెడ్డి ప్రజావాణిలో 58 ఫిర్యాదులు జిల్లా కలెక్టర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.%ొ%. సంగారెడ్డి కలెక్టరేట్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 58 గ్రాములు వచ్చినట్లు కలెక్టర్ వల్లూరు ప్రాంత తెలిపారు. ఆమె తన చాంబర్లో వినతి పత్రాలు స్వీకరించారు. అదనం కలెక్టర్ మాధురి, రే నీ కలెక్టర్ మనోజ్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి వినతి పత్రాలను తీసుకున్నారు. మొత్తం 58 మంది తమ సమస్యలను విన్నవించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ యొక్క ప్రజావాణి ప్రజలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వ్యవసాయదారులు గాని వినియోగదారులు గాని ఎవరు సమస్యలు ఉన్నా వారి యొక్క పరిష్కారాలు వెంటనే పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటివరకు పరిష్కరించడానికి పోతున్నారని రైతులు తెలిపారు. ప్రతి రైతుకు సమస్యలు ఉన్నాయని రైతుల యొక్క సమస్యలను పట్టించుకునే నాధుడు లేదని ప్రతివారం పెడుతున్నటువంటి ప్రజావాణి ఫిర్యాదులు ప్రతిరోజు ఫిర్యాదులను ఎలా సమస్యలను పరిష్కరిస్తున్నారని వారు తెలిపారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి లోని అంబేద్కర్ మైదానంలో జిల్లాస్థాయి క్రీడల పోటీలను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం సీఎం, క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు గట్టి పోటీ ఇచ్చి జిల్లా స్థాయిలో నిలవాలని ఆమె తెలిపారు. క్రీడాకారులందరికి సదుపాయాలు ఉన్నాయా లేవా అని చూసుకొని ఆమె జిల్లా స్థాయి అధికారులకు అడిగి తెలుసుకున్నారు. చలి ఎక్కువ ఉండడంతో క్రీడాకారులు భద్రంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రతిభ కనబరిచిన ప్రతి కీరకారులకు బహుమతులు అందజేస్తామని ఆమె తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎదిగినటువంటి క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులు అవుతారని ఆమె తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ధైర్యం మనసులోని పోటీ తత్వం పెరుగుతుందని ఆమె తెలిపారు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే ఆటలు కంపల్సరీ ఉండాలని ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలు ఆడుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకొని ఉద్యోగుల నిరసన.



కలెక్టర్ కార్యాలయం ముందు కళ్ళకు గుంతలు కట్టుకుని సోమవారం నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు దత్తు మాట్లాడుతూ 9 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. సమగ్ర శిక్షణ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం కోసం తొమ్మిది రోజుల నుంచి కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న గాని ఎవరు పట్టించుకునే నాధుడు లేదని దత్తు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఇలాంటి గవర్నమెంట్లు వచ్చినా పోయినా మా యొక్క ఉద్యోగాలు మాత్రం ఎక్కడ పువ్వని ఆయన దీటుగా స్పందించారు. సమగ్ర శిశు ఉద్యోగులను విద్యాశాఖలో వినీలం చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా చీకటి మన్వీత్ మొదటి పుట్టినరోజు వేడుకలు..



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మేడ్చల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు. చీకటి మానస శరత్ ల కుమారుడు చీకటి మన్వీత్ మొదటి పుట్టినరోజు రోజు వేడుకలు ఆదివారం కుటుంబ సభ్యులు,బంధు మిత్రుల మధ్య భారీ కేక్ ని కట్ చేసి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మన్వీత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ ని తినిపిస్తూ నిండు నూరేళ్లు చల్లగా ఉండలని దీవించిన కుటుంబ సభ్యులు బంధు మిత్రులు, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మానస శరత్ గౌడ్, నానమ్మ రాజమణి, తాతయ్య శ్రీనివాస్, అత్తమ్మ శ్వేత,పెద్దమ్మ సరిత, పెద్దనాన్న శ్రావణ్, బంధు మిత్రులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మాంటిసోరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పర్యవేక్షణ, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లుకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రూప్ 2 పరీక్ష పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, రెండో రోజు ఉదయం సెషన్ లో 2,815 మంది హాజరు కాగా, 3040 మంది గైర్హాజరు అయ్యారని 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్ లో 2,809 పరీక్ష రాయిగా, 3046 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. కలెక్టర్ వెంట మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎగ్జామినేషన్ సెంటర్ ఇంచార్జ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీల అమలు కాలే...

**– టిఫిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి**

వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి లు విమర్శించారు. టీచర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ల కు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు.

ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలన్నారు.ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని మోసం చేసిందన్నారు.సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు.




సంగారెడ్డి జిల్లాలో మిషన్ భగీరథలు పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి శాలిని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో మిషన్ భగీరథ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి సమా దోపిడికి ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువులు ఎంత పెరిగిన మిషన్ భగీరథ జీతాలు పెరగడం లేదని శాలిని తెలిపారు. కందిపప్పు 180 రూపాయల కిలో అయినా ఉల్లిపాయలు ధర 80 రూపాయల కిలో అయినా కార్మికుల వేతనం మాత్రం మారడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి మార్పు అంటే ఎలాగా ఉంటుంది అని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులను నిలువు దోపిడీ చేసినటువంటి పార్టీలు తుడుచుకుపోతాయని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం కొంత వేతనం పెంచి ఆ యొక్క కార్మికులకు శ్రమ దోపిడీ కాకుండా క్రమకు తగ్గ ఫలితం వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేదనుకుంటే జిల్లా స్థాయిలో మిషన్ భగీరథ కార్మికులు అందరూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు చేపడతామని తెలిపారు.

# వారాంతపు సంతలో దొంగల హల్చల్




మేడ్చల్ వాస్తవ తెలంగాణ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో ప్రతి శనివారం వారతపు సంత జరుగుతుంది, ఎక్కువ జనం ఉండడంతో సందులో సడే మీ అన్నట్లుగా దొంగలు హల్చల్ చేస్తు వారి చేతివాటం చూపిస్తున్నారని కుండ భానుచందర్ అన్నారు, సెల్ ఫోన్లను మహిళల మెడలో నుంచి గొలుసులను ఎత్తుకెళ్తున్నారని ఆయన అన్నారు, అలాగే మార్కెట్ కావడంతో రోడంత ట్రాఫిక్ జామ్ అయి గుండ్ల పోచంపల్లి నుంచి కొంపల్లి వెళ్లే వారికి చాలా ఇబ్బందికరంగా ఉంటుందని కుండ భానుచందర్ తెలిపారు, శనివారం రోజు మార్కెట్ సందర్భంగా పోలీస్ సిబ్బంది కానీ మున్సిపల్ సిబ్బంది కానీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మున్సిపల్ కమిషనర్ గారిని కోరుతున్నట్లు తెలిపారు, అదేవిధంగా దొంగల భయం ఎక్కువవడంతో మహిళలు భయాందోళన గురవుతున్నారని కూడా ఆయన తెలిపారు, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ దినదిన అభివృద్ధి చెందడంతో, భవన నిర్మాణ కార్మికులు కూడా ఎక్కవ అవ్వడం తో మార్కెట్ కిటకిట లాడుతుంది, మున్సిపల్ అధికారులు కమిషనర్ గారు కాస్త చొరవ తీసుకొని మార్కెట్ సమయం లో మున్సిపల్ సిబ్బందిని కానీ పోలీసులు వారిని కానీ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

# సంగారెడ్డిలో చట్టాలతో డైరీని రూపొందించడం అభినందనీయం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చట్టాలతో నూతన సంవత్సర డైరీని రూపొందించడం అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర అన్నారు. సంగారెడ్డి జిల్లా కోర్టులో డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డైరీ ని ఇలాగే రూపొందించాలని తెలిపారు. న్యాయమూర్తులు న్యాయమైన చట్టాలతో డైరీ ని రూపొందించడం అరుదుగా జరుగుతుందని ఆమె తెలిపారు ఇలాంటి డైరీని ప్రతి సంవత్సరం ఇలాగే రూపొందించాలని తెలిపారు. చట్టాలు చట్టాలు కోర్టులకు ముడిపడి ఉండడంతో న్యాయవాదులు కూడా ఆ యొక్క డైరీ ఆవిష్కరించడం గొప్పగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మరియు న్యాయవాదులు అందరు పాల్గొన్నారు.

# తూప్రాన్ టోల్ ప్లాజా వే సైడ్ మార్కెట్ లోకి ర్యాంప్, మెట్లు. పలు తీర్మానలు :మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ..




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు పరిపాలన మంజూరి చేస్తూ పలు తీర్మానాలు చేశారు. అందులో భాగంగానే తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద గల వే సైడ్ మార్కెట్ లోకి వెళ్ళడానికి ర్యాంప్, మెట్లు నిర్మాణానికి పరిపాలన మంజూరి సాదారణ సమావేశంలో కౌన్సిలర్ లు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. అలాగే తూప్రాన్ పట్టణంలో మెయిన్ రోడ్ కు అటాచ్ ఉన్న రోడ్ల కు ర్యాంప్ నిర్మాణం చేయాలని తీర్మానించారు. ముఖ్యంగా ప్రజల కోరిక మేరకు వైకుంఠ ధామం వద్ద ఉచిత వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడానికి తీర్మానించారు. ఈ సమావేశంలో చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తోపాటు వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మేనేజర్ రఘువరన్, కౌన్సిలర్ లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్త, శ్రీశైలంగౌడ్, జీన్న భగవాన్ రెడ్డి, మామిడి వెంకటేష్, భైరం ఉమా సత్యలింగం, తలారి పద్మ మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... సంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ స్థాయి ప్రాంతాల క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మలారెడ్డి తెలిపారు. సంగారెడ్డి అంబేద్కర్ మైదానంలోని జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం పరిశీలించారు. సబ్ కేబుల్ ఆమె మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సీఎం క పేరుతో క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. చిన్నచిన్న గ్రామాలలో ఆడుతున్నటువంటి గ్రామీణ క్రీడల పోటీలను ప్రభుత్వం ప్రోత్సహించడం ఆనందకరమని ఆమె తెలిపారు. సీఎం క పేరుతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు ఆ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ పేరుతో క్రీడ పోటీలను నిర్వహిస్తుందని ఆమె తెలుపడం మంచి నడవడిక మంచి క్రీడలు మంచి చదువుకోవడం వంటి నైపుణ్యత నేర్చుకోవాలని విద్యార్థులకు ఆమె ప్రోత్సహించారు. పల్లెటూర్లలో ఉండి చదువుకుంటూ అన్ని రంగాల్లో రాణించిన వారు రససైకి ఎదుగుతారని ఆమె తెలిపారు. ఈ యొక్క క్రీడలకు అనుగుణంగా సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్లో నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొన్నారు.

# అరెస్టుల మీద సోయి పాలన మీద లేదు మాజీ మంత్రి హరీష్ రావు..




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైస్తవులకు ఇచ్చే గిఫ్టులను కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది. క్రిస్టమస్ పండుగను అధికారికంగా జరిపిన తొలి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ గారు, తొలిరాష్ట్రం తెలంగాణ.క్రైస్తవులు పండుగను సంతోషంగా చేసుకునేలా పండుగ తెల్లవారి బాక్సింగ్ డేను కూడా సెలవు దినంగా ప్రకటించి, రెండు సెలవు దినాలిచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఆనేకే బాద్ బతుకమ్మ కా తోఫా బంద్ హెూగయా, రంజాన్ కా తోఫా బంద్ హెూగయా, క్రిస్మస్ కాబీ తోఫా బంద్ హెూగయ్యా ఇ ల ా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులకు అన్ని మతాల వారికి అన్యాయం చేశారు. రాష్ట్రంలో ఇవాళ ఎవరికీ శాంతి లేదు, భద్రత లేదు రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఒర్లుడు తప్ప, ఓదార్పు లేద్న ఏమన్నంటే.. పేగులు మెడలేసుకుంటా, చీరుతా, సంపుతా, గోటీలాడుకుంటా, లాగుల తొండలు సొర్రగొడుత.. గిప్పే తప్ప ఒక వర్గాన్ని ఎవరినైనా ఓదార్చిండా?్న సర్వశిక్ష అభియాన్ వాళ్లు రోడ్డు మీద ధర్నా చేస్తున్నరు. మీకు మాటిచ్చిన, యాడాదికో, ఆర్నెల్లకో, మూడు నెల్లకో చేస్తా అని చెప్పి వారిని ఓదార్చడం లేదు. అడిగిన వాళ్లను అదరగొట్టుడు, ప్రశ్నించిన వాళ్లమీద పగబట్టుడు.. ఇదీ ఈ రాష్ట్రంలో ఇవాళ జరుగుతున్నది. అసెంబ్లీలో అడిగిన దానికి సమాధానం లేదు. రేవంత్ అడ్డగోలుగా అదరగొట్టే మాటలు మాట్లాడుతడు. మాకు మైక్ ఇవ్వండి అని అడిగితే, మైక్ ఇవ్వద్దని స్పీకర్ కు చెబుతడ అసెంబ్లీలో కూడా రేవంత్ రెడ్డి హద్దులు దాటి ప్రవర్తించిండు, అబద్ధాలు మాట్లాడిండు ఏదిపడితే అది అడ్డగోలుగా నోటికొచ్చినట్లు అబద్ధాలు చెప్పి సభను అపవిత్రంగా మార్చిండు వీ ం ప్రభుత్వం పాలసీలు ఏవి అని అడిగితే, పోలీసు వాళ్లను ఇంటికి పంపుతారు. చివరికి ఎందాక వచ్చిందటే.. పోలీసులు తమ పని తాము చేయలేక రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరిగింది, రికవరీ రేటు తగ్గింది.ఎంతసేపూ ప్రతిపక్షాల మీద, వారిని అణచివేయడం మీద, అక్రమ కేసులు పెట్టడం మీద, మా మీద నిఘా పెట్టడం మీద నీ పాలన నడుస్తున్నది. ఏం జరిగింది నీ పాలనలో అంటే.. నిన్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఏడాది శాంతిభద్రతల మీద రిపోర్టు ఇచ్చిండు.్న కేసీఆర్ పాలనకంటే, రేవంత్ పాలనలో ఏడాదిలో 41శాతం క్రైమ్ రేటు పెరిగింది. నువ్వు మంచిగ పనిచేసినవా, లేదా అనడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలదా? గతంలో బీఆర్ఎస్ పాలనలో ఏడాది 25 వేల కేసులైతే – రేవంత్ పాలనలో ఏడాదిలో 35 వేల కేసులైనయి. అంటే 10 వేల కేసులు ఒక్క హైదరాబాద్ నగరంలోనే పెరిగినయి. మర్డర్లు, రేపులు, చైన్ స్నాచింగులు, రాబరీలు, దొంగతనాలు, ల్యాండ్ కేసుల్న ెఎ ెూ ం మినిస్టరువు నువ్వే, ముఖ్యమంత్రివి నువ్వే, నీ పాలనలో 10 వేల కేసులు పెరిగినయంటే ఏమనుకోవాలె, ముఖ్యమంత్రిగా నువ్వు ఫెయిల్, హెూం మినిస్టరుగా నువ్వు ఫెయిల్, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో నువ్వు ఫెయిల్. ్ల రాష్ట్రంలో నీ ఏడాది పాలనలో 9 మతకలహాల సంఘటనలు జరిగినయి. రాష్ట్రంలో శాంతీ లేదు, పౌరులకు భద్రత లేదు, అందరినీ ఇబ్బంది పెడుతా ఉన్నడు రేవంత్ అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి గారు, ఆరు గ్యారెంటీల గురించి చేతులెత్తేసిండు.్న నమ్మి ఓటేసిన రాష్ట్ర ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చిండు రేవంత్ రెడ్డి ఏడాది కాలంలో 1 లక్షా 27 వేల కోట్ల అప్పులు చేసిండు రేవంత్ రెడ్డి, బడా కాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజీలు తీసుకొని బిల్లులిచ్చిండ్న బీఆర్ఎస్ పదేండ్లలో 4 లక్షల 17 వేల కోట్లు చేస్తే, నువ్వు ఒక్క ఏడాదిలోనే 1 లక్షా 27 వేల కోట్ల అప్పు చేసినవు..క్క గ్యారెంటీని అమలు చేయలేదు. రైతుబంద్ బందు చేసినవు, కేసీఆర్ కిట్ బంద్ చేసినవు, న్యూట్రిషన్ కిట్ బంద్ చేసినవు, బతుకమ్మ చీరెలు బంద్ చేసినవు. చెరువులల్లో చేప పిల్లలేసుడు బంద్ చేసినవు. దళితబంధు, బీసీ బంద్ బందు పెట్టినవు. పిల్లలకు ఫీజు రీయింబర్సుమెంట్ బందు పెట్టినవు.కొత్త పథకాలిచ్చిందేమీ లేదు కానీ, ఉన్న పథకాలు బంద్ చేసిండు రేవంత్ రెడ్డి.వాస్తవాలు చెబితే, మేం ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అసెంబ్లీని బుల్డోజ్ చేస్తున్నడు అసెంబ్లీలో రెండు మూడు గంటలు సుత్తి మాట్లాడిండు రేవంత్ రెడ్డి రైతు భరోసా ఎంత ఇస్తవో, ఎన్ని ఎకరాలకు ఇస్తవో, ఎప్పుడిస్తవో ఏమీ చెప్పలేదు మొన్న వానాకాలం రైతుబంధుకు ఎగనామం పెట్టిండు, యాసంగిలో కూడా ఎగనామం పెట్టినట్లే కనబడ్డది చర్చలో, రైతుబంధు ఎప్పుడిస్తవో ఇప్పటికైనా చెప్పాలె. చెప్పిన మాట ప్రకారంగా రైతులందరికీ ఎకరాకు వానాకాలం రూ. 7500 ం యాసంగి 7500 కలిపి 15 వేల చొప్పున ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన మేం డిమాండ్ చేస్తున్నం.కేసీఆర్ ముందే చెప్పిండు రైతుబంధు బంద్ అవుతదని, అప్పుడేమో అట్లా బందు పెట్ట, రైతుబంధు ఇస్త, నేనేమన్నా దివానా గాన్నా అన్నడు ఇవాళ ఎవరు దివానా గాడో మీరే చెప్పాలె. ఇంకా మూడుసార్లు రైతుబంధు ఇవ్వాలన్నడు, కౌలు రైతుకు కూడా ఇస్తమన్నడు, అందరికీ ఎగబెట్టిండు మీ పాలనలో మీది ఒక మాట, మీ మంత్రిది ఇంకో మాట, వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తమన్నడు, ఎగ్గొట్టిండు. ఇవాళ కొర్రీలు పెట్టి, కోత పెడుతున్నడు. ఐదారుగుంటల భూమి ఉన్నోళ్లను కూడా వ్యవసాయ కూలీ కాదంటున్నడు ఎకరం భూమి ఉన్నోళ్లను కూడా వ్యవసాయ కూలీలుగానే గుర్తించాలని బీఆర్ఎస్ కోరుతున్నది. ఉపాధి హామీ పనులకు వెళుతున్న వారందరినీ వ్యవసాయ కూలీలుగా గుర్తించాలని బీఆర్ఎస్ కోరుతున్నది. తిండిపెట్టే రైతులకు తొండి చేసి, పైసలు ఎగ్గొట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నడు .రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ రైతుబంధును ప్రారంభిస్తే, రైతుబంధును బొందపెట్టిండు 11 విడుతల్లో 72 వేల కోట్ల రూపాయలు రైతుంబంధు ఇచ్చి, రైతులపై ప్రేమను చాటుకున్నడు కేసీఆర్ దుక్కిదున్నే రైతు దు:ఖం తీర్చింది కేసీఆర్ అయితే, రైతేను దు:ఖంలో పెడుతున్నడు రేవంత్ రెడ్డి ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను, ఎమ్మెల్యేలను నిలదీయాలని బీఆర్ఎస్ పిలుపినిస్తున్నది రుణమాఫీపై కూడా అంతాఅయిపోందంటున్నడు రేవంత్ రెడ్డి, నేను ఛాలెంజ్ చేసిన, గన్ మెన్లను వదిలేసి ఏ ఊరికైనా పోదాం పద , 25వ తారీక్ ఏ ఊరికైనా పోవడానికి నేను సిద్ధం ముఖ్యమంత్రి మాట అంటే కొంచెం ఇజ్జత్ ఉండాలె కదా, అవేం లేవు ఏడుపాయల అమ్మవారి మీద ఒట్టుపెట్టి మాట తప్పినవు, అమ్మవారు పవర్ ఫుల్ ఇప్పటికైనా తప్పైందని వెళ్లి అమ్మవారి ముందు తప్పులు ఒప్పుకొని ప్రాయశ్చిత్తం చేసుకో వందేళ్ల చరిత్ర కలిగిన మెదక్ చర్చిమీద ఒట్టుపెట్టి మాట తప్పినవు. తప్పు చేసిన వారిని కూడా ఏసుప్రభువు క్షమిస్తాడు, ఇప్పటికైనా ప్రాయశ్చిత్తం చేసుకో. జహంగీర్ పీర్ దర్గామీద కూడా ఒట్టుపెడితివి, మాట తప్పితివి. ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినవు రేవంత్ రెడ్డి. రుణమాఫీపై బ్యాంకర్ల మీటింగులో 49 వేల కోట్లు అన్నడు, బడ్జెట్లో 26 వేల కోట్లు అన్నడు. చివరకు 17 వేల కోట్లు అని, 12 వేల కోట్లే ఇచ్చిండు. మహబూబ్ నగర్ లో 2,750 కోట్లు రుణమాఫీ ఏసేసిన అన్నడు, ఏదీ ఇంకా వేయలే్న 2 లక్షల మీద అప్పు ఉన్నోళ్లు జల్దీ కట్టుర్రి అన్నడు. రైతులు అవి కడితిరి, ఈ మిత్తి, ఆ మిత్తి ఏమై పోవాలె పొద్దున పేపర్ చూస్తే, అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నరు, ఆ వార్త కలిచివేసింది. మెదక్ జిల్లాలో కూడా ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నడు. రేవంత్ పాలనలో దాదాపు నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరు కాంగ్రెస్ వచ్చినంక రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. రైతుబంధు, రుణమాఫీ, అన్ని పంటలకు బోనస్ అన్నీ ఎగ్గొట్టిన్రు 45 లక్షల టన్నుల సన్న వడ్లు కొంటమని మంత్రి ఉత్తమ్ చెప్పిండు, కానీ, కొన్నది మాత్రం 18 లక్షల టన్నులే, వాళ్లలో ఇంకా కొందరు రైతులకు డబ్బులే రాలేదు. ధాన్యం దళారుల పాలైంది, రైతులు మూడు, నాలుగు వందల తక్కువకే ప్రేవేటుకు అమ్ముకున్నరు నేను ఉత్తమ్ కుమార్ ను అడుగుతున్న మీరు కొంటా అన్న సగం వడ్లు ఏడపోయినయి? ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. వడ్లు కొనడం కూడా చేతగానిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, బోనస్, రైతుబంధు రావాలంటే ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయండి.

## బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి



మేడ్చల్ వాస్తవ తెలంగాణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైకు అదుపుతప్పి వ్యక్తి మరణించడం జరిగింది రైలాపూర్ నుండి శ్రీరంగావరం కుమ్మరిగడ్డకు చెందిన మధు 26 సోమవారం మృతి చెందాడు రోడ్డుపై ఏదేచ్ఛగా క్రషర్ మిషన్లు నిర్వహిస్తున్న టిప్పర్ లో కంకర పరిమితికి మించి లోడు ఎక్కువ వేసుకుని రోడ్లపై పడడం జరుగుతుంది అటుగా వెళుతున్న మధు కంకరపై బైకు స్కిట్ అవ్వడంతో చెట్టుకు గుద్దుకొని మృతి చెందడం జరిగింది పోలీసు వారికి సమాచారం ఇవ్వడంతో పోలీసు వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో మాయ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు. గత పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు.వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ విందులో శాసనసభ్యులు , ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి పరుపుని అశోక్ ముదిరాజ్ ఆర్థిక సాయం



తూప్రాన్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బుర్జకాడి పోచయ్య ఆదివారం అనారోగ్యంతో చనిపోయాడు అని తెలుసుకున్న కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరుపుని అశోక్ ముదిరాజ్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహకారంగా బాధిత కుటుంబానికి తన సొంత డబ్బులు 10000/. రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ సందర్భంగా పరుపుని అశోక్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరుపుని రమాకాంత్, పురుషోత్తం, వెంకటేష్, నర్సింగ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి..



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించినహో ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు తో పాటు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులనుహో స్వీకరించడమైనది.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లోహో మొత్తంహో దరఖాస్తులు 85 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలనిహో అధికారులను ఆదేశించారు. భూ సంబంధిత సమస్యలు-35, ఇందిరమ్మ ఇండ్లు-12, పింఛన్-03, ఇతర సమస్యలు 35 దరఖాస్తులు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి ప్రజావాణిలో 68 ఫిర్యాదులు.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ తో పాటు నగరం కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజరానీలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. మొత్తం 68 మంది తమ సమస్యలను విన్నవించినట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది విరాధులను రెండు మూడు సార్లు ఇస్తున్నారు అలా ఇవ్వకుండా ఒకేసారి ఇస్తే బాగుంటుందని పద్మజనా తెలిపారు. రెండు మూడు సార్లు ఇచ్చిన కావడం లేదని ఇస్తున్నామని ప్రజలు తెలిపారు. అలాంటప్పుడు మీరు ఇచ్చినటువంటి రిసిప్ట్ చూపించిన కలెక్టర్ ఆఫీస్ లో ఏమి జాబు రావడంలేదని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయోజనం మొరపెట్టుకున్నారు. ప్రతివారం ఇచ్చినా ఫిర్యాదులు వారం రోజుల్లోపు అయిపోవాలని లేనిచో రాష్ట్ర ప్రభుత్వము ఏం చేస్తుందని ప్రజలు వివరించారు. ప్రతి సోమవారం ఇచ్చిన ఫిర్యాదు వెంటనే పరిష్కరించాలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించడం పరిష్కారాలు ఎక్కడ కావడం లేదని వారు విజ్ఞప్తి చేశారు.ఇప్పుడు ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్కు నిర్ణయించుకున్నారు.

## నాగారం మున్సిపాలిటీ లో ఈ రోజు కరెంట్ కూ అంతరాయం...




కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ 24.11.2024 మంగళవారం. సబ్ స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉ ండదు. 1 వ ఫిడర్ రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ ఆర్ టి సి కాలనీ ఫీడర్ 11:00 ఉదయం నుండి మధ్యహ్నాం 4:00 వరకు ఈ ప్రాంతాలు శ్రీనివాస్ నగర్ కాలనీ, ఆర్ టి సి కాలనీ, రిక్వెల్ఫోర్డ్ పాఠశాల, ఓ యు కాలనీ, మధురా నగర్, టి పి ఎస్ పుష్ప, ఎల్మోట్ కాలనీ మరియు 2 వ ఫిడర్ రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ రామాలయం ఫీడర్ ఉదయం 11:00 నుండి మధ్యహ్నాం 04:00వరకు, ఈ ప్రాంతాలు రాంపల్లి గ్రామం, పాత గ్రామం రాంపల్లి, సాహితీ హర హర వెంట్యూట్, శుభం ఎన్క్లేవ్, జై భవానీకాలనీ, సాయి బాబా నగర్ కాలనీ, లక్ష్మీ నగర్, వి ఎస్ టి కాలనీ, అయ్యప్పనగర్, రోజ్ గార్డెన్, నీలగిర్ ఎన్క్లేవ్, సిరి ఎన్క్లేవ్, సిలికాన్, ఎన్ఎస్ఆర్ మెడోస్, లోటస్ కౌంటీ మరియు 3 వ ఫిడర్ రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ శ్రీ నగర్ ఫీడర్ ఉదయం 11:00 నుండి మధ్యహ్నాం 04:00 వరకు, ఈ ప్రాంతాలు: రాంపల్లి నుండి చెర్లపల్లి రహదారి, రాంపల్లి పారిశ్రామిక ప్రాంతం, డి ఎస్ ఆర్ కాలనీ, సాయి నగర్. 4వ ఫిడర్ రాంపల్లి సబ్ స్టేషన్ నుండి 11కేవీ ఆర్ ఎల్ నగర్ ఫీడర్ ఉదయం 11:00 నుండిమధ్యహ్నాం 04:00 వరకు, ఈ ప్రాంతాలు: ఆర్ ఎల్ నగర్, భరత్ నగర్, శ్రీదేవి నగర్, లయన్స్ క్లబ్ హాస్పటల్, పోచమ్మ గుడి, పెన్నా గోడౌన్, ప్రగతి నగర్, గణేష్ నగర్, సంతోష్ నగర్, సూర్య నగర్, సావిత్రి నగర్, శేషాది నగర్, లక్ష్మీ నగర్ లలో కరెంట్ కూ అంతరాయం కలుగుతుంది అని విద్యుత్ సంబంధిత అధికారులు పొడిగింపు. ఎస్.మురళీ కృష్ణ కీసర తెలిపారు.

## సొంత డబ్బులతో మొరం వేయించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... సంగారెడ్డి జిల్లా కంది మండలం జాతీయ రహదారి నుంచి విజ్ఞానం కాలనీ కి వెళ్లేటటువంటి రోడ్డు గుంతల మయంగా మారడంతో స్పందించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సోమవారం మొరం వేయించారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు తన సొంత డబ్బులతో రోడ్డుపై మొరం వేయించినట్లు తెలిపారు. కాలనీవాసులు కూడా మేము సైతం అంటూ ఎవరికి తోచినంత వారు మనకు ఖర్చు అయినదాంట్లో కొంత భాగాన్ని ఇచ్చుకున్నారు. అంటే లీడర్లు కలిసి ఏ పిచ్చి మేము ఏశామంటారు కాబట్టి ప్రజలు కూడా కాలనీవాసులు అందరు తల ఇంత వేస్తే అందరి సహకారం ఉ ంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు మందుల నాగరాజు పాల్గొన్నారు.

## మహా పాడిపూజా ఘనంగా నిర్వహించిన: మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అయ్యప్ప స్వామి అందరిని సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా చూడాలని కోరుకుంటున్నానని అయ్యప్ప స్వామి కోరిన కోర్కెలు నెరవేర్చలని రాష్ట్ర సర్పంచ్ ఫోరం మాజీ ఉపాధ్యక్షులు కళ్లకల్ మాజీ సర్పంచ్ బిజెపి జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు కల్లకల్ లోని తన నివాసంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభావంగా నిర్వహించారు అయ్యప్ప స్వామికి అభిషేకం, అర్చన, దీపారాధన, పుష్పాలంకరణ కార్యక్రమాలు పేద పండితులు నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వామి భజన కార్యక్రమము నృత్యాలు కన్నుల పండుగగా జరిగాయి అనంతరం 18 మెట్ల మహా పడిపూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు మెదక్ జిల్లా కార్యదర్శి భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, నాయకులు పుర ప్రముఖులు కాళిదాస్, ప్రభాకర్ గురు స్వామి, లక్ష్మీ నరసింహ గౌడ్,వెంకటయ్య, బిక్షపతి, భూషణం, ధర్మేందర్, డాక్టర్ పెంటయ్య, పలు పార్టీల ప్రజా ప్రతినిధులు బంధువులు హాజరయ్యారు వచ్చిన అయ్యప్ప స్వామి భక్తులతో పాటు ఇతర భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నప్రసాదాన్ని అందజేశారు

# స్నేహ మోడల్ పాఠశాల క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లీ డిసెంబర్ (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ శంషి గూడ ఇంద్రా హిల్స్ స్నేహ మోడల్ పాఠశాల లో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు స్నేహ మోడల్ పాఠశాల లో క్రిస్మస్ వేడుకల్లో ఏర్పాటు చేసినటువంటి కేక్ ని విద్యార్థులతో కలిసి కట్ చేశారు విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో మాధవరం రంగారావు, ఎర్రవల్లి సతీష్, స్నేహ మోడల్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.రాజు, ప్రిన్సిపాల్ ఎం.మమతరాజ్, శామ్యూల్ , పాస్టర్ హారిస్ ,పాస్టర్ ఇజ్రాయెల్ ఎం.స్నేహ రాజ్, ఎం.నిఖితా రాజ్ తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేస్తా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల జిల్లా భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సోమవారం సందర్శించి, కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు ఎమ్మెల్యే చిత్ర ప్రభాకర్ గారి విశ్రాంతి ఉద్యోగులు స్వాగతం పలికి చాలువతో సన్మానించి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజల తరఫున పోరాటానికి ఎక్కడ కూడా తగ్గేది లేదు ఎమ్మెల్యే సంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. భవన నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి వారు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు 2018లో మాజీ మంత్రి హరీష్ రావు గారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆశీర్వాదంతో సంఘ భవనానికి స్థలం కేటాయించి నిధులు కేటాయించాలని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన మీ అందరికీ శిరస్సు వంచి పాదాభివందనం సంఘ భవనానికి పూర్తి సహకారం ఉంటుంది బోనం పైన అంతస్తు వేసుకోవడానికి కూడా నా సహకారం ఉంటుందని మీరు పోగు చేసి ఖర్చు చేసిన డబ్బులు కూడా ఇప్పించడానికి కృషి చేస్తానని తెలిపారు.మీ అవసరాలకు కొంత డబ్బులు కూడా ఇవ్వడానికి నా వంతు కృషి చేస్తా మీతో ఉంటూ వెంటే ఉండి సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం పూర్తి అయిన ఇచ్చిన హామీలు అమలు మాత్రం కావడం లేదు ప్రజల పక్షాన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని తెలిపారు. యొక్క కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు జీవి శ్రీనివాస్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరాశను తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేస్తూ, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా పార్లమెంట్ సాక్షిగా అవహేళనగా మాట్లాడటానికి సంగారెడ్డి జిల్లాలోని వివిధ బహుజనుల సంఘాలు నిరసిస్తూ అమీషాను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తల చేయాలని, వారు డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతికి మరియు కేంద్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా కోరడమైనది ఇకమీదట ఎవరైనా, ఎంతటి వారైనా బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేస్తే అందరికీ ఇదే గతి పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగినది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ భోజన ప్రజా సంఘాల నాయకులు పి పిరామారావు, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డాక్టర్ బీరయ్య యాదవ్ బీసీ మహిళా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహమూద్ అలీ, తమ్మల దుర్గాప్రసాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బి అశోక్ కుమార్ జిల్లా గౌరవ అధ్యక్షులు బంజారా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, అజ్మీల మాణిక్యం అశోక్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ పల్లె సంజీవయ్య మందుల వరలక్ష్మి అరుణ పోలీస్ రామచంద్రయ్య, శ్రీకాంత్ నాయకులు ఎక్స్ ఎంపిటిసి సురేష్ డాక్టర్ ప్రభుదాస్, మూలయ రావుల నాగరాజ్ ఉదయ్ మోహన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల యొక్క నిరవధిక సమ్మె



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట సమగ్ర శిక్ష అభియన్ ఉద్యోగుల యొక్క నిరావధిక సమ్మె 17వ రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షుడు పాల్గొని డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణమద్దతు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షణ అభ్యర్థులను వెంటనే రెగ్యులర్ చేయాలని కె జి బి, డి పి ఓ, కంప్యూటర్ ఆపరేటర్లను ఎం ఎస్ కో ఆర్డి డినేటర్ మెసెంజర్,స్కూల్ లెవెల్ ఉద్యోగస్తులు అందర్నీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేయాలని వారికి రావాల్సిన బెనిఫిట్స్ ని తొందరగా అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు


# వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' ప్రదర్శన విజయవంతం చేయండి



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోరుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఫిబ్రవరి 03.02.2025 న హైదరాబాదులో జరుపతలపెట్టిన 'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' మహా ప్రదర్శన విజయవంతం చేయాలని 'వెయ్యి గొంతులు - లక్ష డప్పులు' కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి డప్పోల్ల రమేష్ మాదిగ గారు కోరారు. ఆదివారం సింగూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మాదిగ జాతి బిడ్డలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి మాదిగలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు సంకన డప్పు వేసుకుని హైదరాబాద్ తరలి రావాలన్నారు. కవులు కళాకారులు విద్యావంతులు నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా జనవరి మూడవ తారీఖు నుండి ఫిబ్రవరి మూడు వరకు నెల రోజుల పాటు రథయాత్ర నిర్వహిస్తామన్నారు. ముప్పై ఏళ్ల దండోరా పోరాటం ఫలితంగా ఆగస్టు ఒకటిన భారత సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ద్వా రా వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అన్నారు. వర్గీకరణ అమలును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ లేకుండా జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్ర స్థాయిలో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్లె సంజీవయ్య, చౌటకూర్ కృష్ణ, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి డప్పు అశోక్ ప్రముఖ రచయితలు సొన్నాయిల బాలరాజు, అమృత్ బండారి, కోవూరి నర్సింలు మరియు ఎమ్మార్పీఎస్ చౌటకూర్ మండల ఇంచార్జి ఎర్రోళ్ల రమేష్ భూమకోల్ల లింగం, శివన్నోల్ల గణపతి, నాగులపల్లి శ్రీహరి, ఏర్పుల రాజేందర్, శ్రీకాంత్, శ్రావణ్, బొర్రా లక్ష్మన్, బురుకల శివకుమార్, దిగంబర్, డి.అశోక్,

# బహుముఖ ప్రజ్ఞాశాలి పి.వి. సేవలు చిరస్మరణీయం

## – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లీ డిసెంబర్ 23(వాస్తవ తెలంగాణ ) భారత రత్న, ఆర్థిక సంస్కరణల పితామహుడు, రాజనీతిజ్ఞుడు, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పి.వి. నర్సింహా రావు 20 వ వర్ధంతి సందర్భంగా నెక్లస్ రోడ్ లోని పి.వి. జ్ఞాన భూమి వద్ద ఘనంగా నివాళులు అర్పించి, మీడియా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , పి.వి. ప్రభాకర్ రావు , సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతదేశ తెలుగు ప్రజలు గర్వించదగ్గ నాయకుడు పి.వీ నరసింహారావు తెలంగాణ పల్లె నుంచి దేశ ప్రధానిగా అంచెలంచెలుగా ఆయన ఎదిగిన తీరు ఆదర్శనీయమని, దేశానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవి అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా పీ.వీ నరసింహారావు సేవలందించడం మనందరికీ గర్వకారణమని, ఆయన రక్షణ, విదేశాంగ, హోంశాఖా మంత్రిగా, ముఖ్యమంత్రిగా, బహు బాషా వేత్తగా, రచయితగా, న్యాయ శాస్త్ర కోవిదులు, అపర చాణక్యుడిగా పేరొందారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకొని, భారత ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా పేరొందిన మేధావి అని, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి చట్టాన్ని, భూ సంస్కరణలు అమలు చేసి మిగులు భూములు పంచిన ఘనత పీవీ దేనని, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా గురుకుల పాఠశాలలు విద్యారంగానికి ఎనలేని సేవలు అందించి, విద్య వ్యవస్థ పటిష్ట పరిచి ఇంత ఉన్నత స్థాయికి రావడానికి ప్రధాన కారణం ఆయనేనని, పీవీ కీర్తిని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఆయన ఆలోచన విధానాలు కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు ఉపయోగపడుతాయని అన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

## – మంత్రి పదవికి రాజీనామా చేయాలి



వాస్తవ తెలంగాణ న్యూస్ ,,రిపోర్టర్ రవికుమార్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ బస్వాపూర్ మాడల్ స్కూల్ చౌరస్తా దగ్గర పార్లమెంట్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బగ్గుమన్న మండల అంబేద్కర్ సంఘం సభ్యులు అమిత్ షా దిష్టిబొమ్మను దాహనం చేస్తూ వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి ఈ విషయంపై మౌనం విడాలని ఇప్పటివరకు కేంద్ర మంత్రివర్గం ఎవరు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించలేదని దీనిపై దేశవ్యాప్తంగా దళిత సంఘాలు అంబేద్కర్ వాదులందరూ ఉద్యమించవలసిన అవసరం ఉందని తెలిపారు. అమిత్ షా క్షమాపణలు చేసి రాజీనామా చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ వాదులందరినీ ఏకం అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సభ్యులు తలారి అంజయ్య. మ్యాతరి పోచయ్య. మేతర శ్రీను మధుసూదన్ శ్యాంసుందర్. కరుణాకర్ లడ్డు రజిని శ్రీకాంత్ వినయ్. మధు నిఖిల్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆలోచనలు చేయాలి




కూకట్ పల్లీ డిసెంబర్ (వాస్తవ తెలంగాణ ) తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రపసా) గ్రేటర్ కుత్బుల్లాపూర్, చింతల్‌లోని శ్రీ ఆద్య అకాడమీలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ శిక్షణను ఏర్పాటు చేశారు. ఎస్‌జి కన్వెన్షన్‌లో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్రతో పాటు సూరారంకాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, మండల విద్యాధికారి జెమిని కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల పలు అంశాలపై అవగాహన కల్పించారు. 55 పాఠశాలలకు చెందిన సుమారు 2200 మంది పదవతరగతి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ సంద్ర మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో తల్లిదండ్రులు, గురువులు, సైనికులు, రైతులను మాత్రమే నిజమై హీరోలుగా గుర్తించి గౌరవించాలన్నారు. సినిమాలలో నటించే హీరోలను తమ జీవితాలకు ఆదర్శంగా తీసుకోవద్దని సూచించారు. చెడువ్యసనాలకు లోనుకాకుండా ముందుకు వెళ్ళినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పదవతరగతి, ఇంటర్మిడియెట్ కలిపి మూడు సంవత్సరాలు కష్టపడి చదువుతూ భవిష్యత్తుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే ఇక జీవితంలో మిమ్మల్ని ఎవరూ ఆపలేరన్నారు. జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ మత్తుపానీయాలు, డ్రగ్స్ మహమ్మారిలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. తరగతిలో ఉత్తమ విద్యార్థి అంటే అందరికి కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమే కాదనీ, అన్ని కోణాల్లో విశ్లేషించుకునే శక్తిని పెంపొందించుకున్నవారే ఉత్తములని తెలిపారు. లక్ష్యాన్ని నిర్ధారించుకొని దానిని సాధించుకునేందుకు ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించడం హర్షనీయమని నిర్వహకులను అభినందించారు. కుత్బుల్లాపూర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించి మేడ్చల్ జిల్లాలోనే ఆదర్శవంతంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బిర్రు ఆంజనేయులు, శ్రీ ఆద్య అకాడమీ కరస్పాండెంట్ విశ్వనాథ్ చారి, ట్రపస చైర్మన్ కోల వెంకటేశ్, అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధానకార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకుమార్ లతో పాటు కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లి మున్సిపల్ నూతన ఎస్సీ సెల్ అధ్యక్షులుగ నియమితులైన కుండ భానుచందర్ బిబిబి



గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కుండ భానుచందర్ ను నియమిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, మరియు మేడ్చల్ మున్సిపల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కుండ భానుచందర్ కు నియామక పత్రాన్ని అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఎప్పుడు కష్టపడే వారిని గుర్తించి,అలాగే గతంలో చేసిన పనులను పరిశీలిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు, నూతనంగా నియమితులైన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ మాట్లాడుతూ నా పైన ఉన్న నమ్మకంతో నాకు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రియతమ్ గారికి , మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారికి , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారికి , మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి గారికి , గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్ గారికి, మరియు గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కుండ భానుచందర్ తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ లోని 9 గ్రామాల ప్రజలందరినీ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కుండ భానుచందర్ అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశ పెడుతున్న పథకాలను, ఎప్పటికప్పుడు ప్రజలలోకి తీసుకెళ్తూ, ప్రజలకుసేవ చేస్తానని ఆయన అన్నారు, గతంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం ఉందని ఎప్పుడు గుండ్ల ప్రజలకు అందుబాటులో ఉంటానని కూడా కుండ భానుచందర్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్, కుండ ప్రవీణ్ కుమార్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు వాణిజ్య శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వినియోగదారులు-రక్షణ చట్టాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులు మరియు జడ్జ్ విజయకుమార్ మాట్లాడుతూ వినియోగదారులు చైతన్యవంతంగా ఉన్నప్పుడే ఉత్పత్తిదారులు మరియు అమ్మకముదారుల యొక్క అక్రమ కార్యకలాపాల నుండి రక్షణ పొందగలరని తెలిపినారు. వినియోగదారులు నాణ్యమైన వస్తువులనే ఉపయోగించాలని, వ్యాపారస్తులచే మోసానికి గురైనప్పుడు చట్టపరంగా న్యాయాన్ని పొందడానికి అనేక వినియోగదారుల రక్షణ చట్టాలు ఉన్నాయని పేర్కొన్నారు. వినియోగదారుల చట్టాలు, జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల కమిషన్ల యొక్క కార్యకలాపాల గురించి వివరంగా వివరించారు. వినియోగదారులు అమ్మకం దారుల నుండి మోసాలకు గురైనప్పుడు జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్ ద్వారా సహాయాన్ని పొందవచ్చని వస్తువుల నాణ్యత లేకపోయినా డూప్లికేట్ అయిన వినియోగదారుల సంఘాలను గాని కమిషన్లను గాని సంప్రదిస్తే సరియైన న్యాయాన్ని పొందవచ్చునని తెలిపినారు. 5 లక్షల లోపు వస్తువులకు సంబంధించి వినియోగదారుడు మోసానికి గురైతే జిల్లా వినియోగదారుల సంఘము ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రశ్నించడం మొదలుపెట్టినప్పుడే అమ్మకముదారుల నుండి రక్షణను పొందవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన యూత్ మోటివేటర్ కూన వేణు మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం మన ధర్మమని విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగితే విజయవంతమైన పౌరులుగా సమాజంలో గుర్తించబడతారని, నవ భారతదేశాన్ని నిర్మించే బాధ్యత యువతదేనని తెలిపినారు. యువత మారకద్రవ్యాలు మద్యపానము, ధూమపానం వంటికి దూరంగా ఉండాలని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతామని తెలిపినారు. ఉత్పత్తిదారుల ఉత్పత్తికి సంబంధించి మోసపూరితమైన ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండడమే కాకుండా, నాణ్యమైన వస్తువులను వినియోగించాలని వస్తువులు కొన్నప్పుడు వాటికి సంబంధించిన బిల్లులను పొందాలని అప్పుడే ఆ బిల్లులను సరి చేసుకోన్ భద్రపరుచుకోవాలని అప్పుడే వినియోగదారుల సహాయక సంఘాలు కమిషన్ల నుండి రక్షణ లభిస్తుందని తెలిపినారు. ప్రస్తుతం మనము ఉపయోగించే వస్తువులు ఎక్కువగా కల్తీ తో కూడినటువంటివని యువత ఇటువంటి వాటిపై అవగాహన కలిగి ఉండి మోసానికి గురవుతే వినియోగదారుల సంఘాలను సంప్రదించి న్యాయాన్ని పొందడమే కాక ఈ సంఘాలకు సంబంధించి ప్రజలలో చైతన్యము చేయవలసిన బాధ్యత యువతదేనని తెలిపినారు. ఈ కార్యక్రమానికి మరొక వక్తగా విచ్చేసిన తూనికలు కొలతల శాఖ అధికారి విజయసారథి మాట్లాడుతూ వస్తువులను కొన్నప్పుడు తూలికలు కొలతలను చూసుకోవాలని వాటిలో లోపాలు ఉంటే వినియోగదారులు సంబంధిత అధికారులను సంప్రదించి న్యాయాన్ని పొందవచ్చు అని తెలిపినారు వినియోగదారులు అప్రమత్తంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో తూనికల కొలతల శాఖ జిల్లా అధికారి అనిల్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, వాణిజ్య శాఖ విభాగాధిపతి జ్యోతి, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సదయ కుమార్, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు వీరేందర్ శ్యామ్ కుమార్ ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఆహ్వాన పత్రికను అందజేసిన అనిల్ అన్న యువసేన సభ్యులు



బోథ్ నియోజకవర్గం 23సోమవారం జాధవ్ అనిల్ అన్న యువసేన బజార్ హత్నూర్ ఆధ్వర్యంలో యువ నాయకులు చిలుకూరి శరత్ కృష్ణ గారి ప్రత్యేక చొరవతో ఈనెల 25వ తేదీన బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రారంభమయ్యే భగత్ వినోద్ స్మారక కబడ్డీ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని నెరడిగొండ మండల కేంద్రంలో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని ఆహ్వానించిన యువసేన సభ్యులు. ఈ సందర్భంగా అనిల్ అన్న మీద అభిమానంతో యువసేన ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించి యువకులని క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో శరత్ కృష్ణ, అజయ్, సాయి చైతన్య సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు మర్లపెల్లి విద్యార్థుల ఎంపిక



బోథ్ నియోజకవర్గం న్యూస్ సోమవారం 23ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలలో మర్లపెల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి పొంది రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ సీఎం కప్ టోర్నమెంట్ కి సెలెక్ట్ అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తూరి హనుమాండ్లు మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ కే షబ్బీర్ తెలిపారు సెలెక్ట్ అయిన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విమల గ్రామస్తులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ విద్యార్థులు ఈనెల 27 నుంచి హకీంపేట్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు.

## టేకు చెక్కలు పట్టుకున్న అటవీశాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు..



బోథ్ నియోజకవర్గం న్యూస్ సోమవారం 23: వచ్చిన నమ్మదగిన సమాచారం పై సిరి చెల్మా ఎల్లమ్మ గూడ అటవీ ప్రాంతం లో సోదాలు నిర్వయించంగా అడవిలో అక్రమంగా నరికి చెక్కలు కోసిన చోట 30 వేల విలువైన 20 టేకు చెక్కలు పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి ఆదిలాబాద్ తెలిపినారు.. వాటిని జప్తు చేసి సిర్చేలమ క్వార్టర్ కి తరలించి కేసు నమోదు చేసి నేరస్థుల గురించి విచారణ జరుపుతున్నట్లు తెలిపినారు ప్రాథమిక విచారణలో గుండాల గ్రామానికి సంబందించిన నలుగురు ఉన్నట్లు తెలిసినదని చెప్పినారు.. ఈ తనికి లో డివై ఆర్ఓ కవిత, బీటు ఆది కారులు సజన్ లాల్, శ్యామసుందర్, సుభాష్, సచిన్, స్వాతి మరియు బేస్ క్యాంప్ టీం డ్రైవర్ సమాధాన్ పాల్గొన్నారుశ్రీనివాస్ రెడ్డి గంటల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టాస్క్ ఫోర్స్ ఆదిలాబాద్ పాల్గొన్నారు

## రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**– సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా రైతులకు ఘనంగా సన్మానం .**




గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జాతీయ రైతు దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరుపుకుంటున్నాం రైతుల సంక్షేమం కోసం తన జీవితమంతా అంకితం చేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిగా ఈరోజు రైతు దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు సంఘం వద్ద గ్రామ రైతు సంఘం ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని మహిళా రైతులను సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

## తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ను కలిసిన మంద కొమురమ్మ నగర్ వాసులు



ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారిని జాతీయ నాయకులు ,మంద కొమురమ్మ నగర్ కాలని వ్యవస్థాపకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ గారు కలిసి కాలని పరిస్థితి వివరించారు, మంద కొమురమ్మ నగర్ కాలని గౌ,శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో గత 11 సంవత్సరాల క్రితం జెండా తో కాలని నిర్మాణం చేయడం జరిగింది,గత ప్రభుత్వం ఇంటి పట్టాలు,ఇంటి నెంబర్లు ఇవ్వడం జరిగింది,కానీ కాలనిలో ఇప్పటివరకు కనీస సౌకర్యాలు కరెంట్ స్తంభాలు,రోడ్లు,డ్రెయినేజీ లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు, మంద కొమురమ్మ నగర్ కాలానికి మీ ఫండ్ నుండి కరెంట్ స్తంభాలు ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు, రవీందర్ రావు గారు సానుకూలంగా స్పందించి మా కాలానికి తప్పకుండా 10 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకులు కంది పాటి బిక్షపతి, ఈదురు సైదులు పాల్గొన్నారు

## సినిమాలపై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు




జై భీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రాలేదు.. అలాంటి సినిమాలకు ప్రోత్సహకాలు ఇవ్వలేదు కానీ.. పోలీసుల బట్టలు విప్పి నిలబెట్టే సినిమాలకు అవార్డులు ఇస్తున్నారని విమర్శించారు చంకలో బిడ్డను పెట్టుకుని ఉన్న మహిళ హక్కుల కోసం పోరాడిన సినిమాలకు అవార్డులు రాలేదు.. స్మగ్లర్ పాత్ర చెసే సినిమాలకు అవార్డులు వస్తున్నాయన్నారు వరంగల్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ.. స్మగ్లర్ హీరో, స్మగ్లింగ్ ను కట్టడి చేసే పోలీస్ విలన్ ఎలా అవుతారు? అని ప్రశ్నించారు ఇవేం సినిమాలు? ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయన్నారు మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాలని సీతక్క కోరారు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సినిమాలకు ప్రోత్సాహం అందిస్తుందో ఆలోచించాలన్నారు సీతక్క సినిమాలను గౌరవిస్తామన్నారు హక్కులు కాపాడే లాయర్ జీరో.. స్మగ్లింగ్ చేసేవారు హీరో ఎలా అవుతారని ప్రశ్నించారు సందేశాత్మక సినిమాలు రావాలని సీతక్క అన్నారు

## తుపాకులగూడెం గ్రామ చర్చి ఫాస్టర్ పీర్ల శ్రీను గారికి ముందుగా క్రీస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి బియ్యం అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు..



23:12:2024 సోమవారం రోజునా బుట్టాయిగూడెం గ్రామంలో మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ పిలుపుమేరకు ఈరోజు నుండి జరగబోయే క్రీస్మస్ వేడుకలకు సంబంధించి కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామానికి చెందిన చర్చి ఫాస్టర్ పీర్ల శ్రీను గారిని బియ్యం అందజేసి కన్నాయిగూడెం మండల క్రైస్తవ సోదారులందరికి క్రీస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు.. ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు, బుట్టాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు సునార్కని శ్రీరాములు,యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు జనగాం వసంతరావు,మండల యూత్ నాయకులు జాడి నరేష్, జనగాం సందీప్,సీనియర్ నాయకులు జనగాం గంగయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు బైరి ప్రశాంత్ గౌడ్.



(వాస్తవ తెలంగాణ దినపత్రిక కొంపల్లి డిసెంబర్-24) కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఉమా మహేశ్వర కాలనీలో నివాసం ఉండే శివరాత్రి రవి(34) గత కొని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని కార్యకర్తలతో విషయం తెలుసుకున్న కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్.కాలనీకి చేరుకొని తనవంతు సహాయంగా పది వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పేద.బీద ప్రజలకోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.హార్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాన్ని ప్రజలకు అందించడంలో తమ పార్టీ నాయకులు ముందున్నారని ప్రజలకు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖదీర్ బాయ్.ఆంజనేయులు ముదిరాజ్.బస్తీ నాయకులు వరుణ్ రాజ్, యోగి, వెంకటయ్య,కావాలి నవీన్, మరియు వడ్డెర సంఘము నాయకులు బాలయ్య,ఆంజనేయులు ,రాజు,సంభయ,స్వామి,తదితరులు పాల్గొన్నారు

## గీతం పాలక మండలి సభ్యులుగా ఇద్దరు మహిళా నాయకులు

**– స్వాగతించిన గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: గాంధీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (గీతం) పాలక మండలి (గవర్నింగ్ బాడీ) సభ్యులుగా ఇద్దరు ప్రముఖ మహిళా నాయకులు జస్టిస్ కె.విజయలక్ష్మి, పద్మజ చుండూరు చేరినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యూహాత్మక చర్య విశ్వవిద్యాలయం యొక్క వైవిధ్యం, మహిళా ప్రాతినిధ్యం, దాని నాయకత్వ నిర్మాణంలో చేర్చడం పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది. జస్టిస్ కె.విజయలక్ష్మి: ప్రముఖ న్యాయమూరి జస్టిస్ కె.విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవంతో గీతం పాలక మండలిలో చేరారు. ఆమె విశిష్టమైన కెరీర్ లో రెండు రాష్ట్రాలలో ప్రభుత్వ న్యాయవాదిగా కూడా సేవలందించారు. మధ్యవర్తిత్వ వ్యవహారాలలో నిపుణురాలిగా ప్రసిద్ధి చెందిన జస్టిస్ లక్ష్మి, తన న్యాయపరమైన చతురతతో విశ్వవిద్యాలయ పాలనను గణనీయంగా మెరుగుపరచగలరని అభిలషిస్తున్నారు పద్మజ చుండూరు: ఫైనాన్షియల్ సర్వీసెస్ నిపుణురాలు పద్మజ చుండూరు మనదేశంతో పాటు అమెరికాలో కూడా ఆర్థిక సేవల రంగంలో 37 ఏళ్లకు పైగా విస్తృత అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎన్ఎస్ డీఎల్, ఇండియన్ బ్యాంక్ వంటి గౌరవప్రదమైన సంస్థలలో క్రియాశీల భూమిక పోషించడంతో పాటు, ఆర్థిక వ్యవహారాలలో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. డిజిటల్ బ్యాంకింగ్, కార్పొరేట్ గవర్నెన్స్, నాయకత్వంలో ఆమె లోతైన నైపుణ్యం గీతంకు అమూల్యమైనది. జస్టిస్ లక్ష్మి, పద్మజలను పాలక మండలిలో చేర్చుకోవడం గీతం కమ్యూనిటీకి సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తోంది. వారి నాయకత్వం, అంతర్దృష్టులు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిని వారి సంబంధిత రంగాలలో రాణించేలా ప్రేరేపిస్తాయని భావిస్తున్నారు. గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త సభ్యులకు గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఘనస్వాగతం పలికారు. 'జస్టిస్ లక్ష్మి, పద్మజలు బోర్డులో ఉండటం గౌరవంగా భావిస్తున్నాం. వారి ఉనికి నిస్సందేహంగా మా విశ్వవిద్యాలయం యొక్క నిర్ణయాత్మక ప్రక్రియను సుసంపన్నం చేస్తుంది. ప్రపంచ స్థాయి విద్యను అందించే మా మిషన్ కు దోహదం చేస్తుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. విభిన్న దృక్కోణాలకు విలువనిచ్చే సమ్మిళిత వాతావరణాన్ని గీతం పెంపొందిస్తున్నందున, ఈ విశిష్ట నాయకుల చేరిక శ్రేష్ఠత వైపు దాని ప్రయాణంలో ఒక మైలురాయిని సూచిస్తోంది.

## కార్పొరేట్ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

**– తరంగణి మేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలు పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యారంగంలో మెలుకువలు నేర్పిస్తున్నాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ మరియు అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి ఉపాధ్యాయుల కోసం పటాన్చెరు పట్టణంలోని అంగన్వాడి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్య తరంగణి టీచర్స్ మేలాలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన నృత్య రూపకాలు, కథలు చెప్పడం, అక్షరాస్యత కృత్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ శిశు విద్యార్థులకు ప్రాథమిక విద్యను అందించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సేవలు అందించడంలో అంగన్వాడీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం తరంగిణి కార్యక్రమం పేరుతో అంగన్వాడి ఉపాధ్యాయులకు నూతన విద్యా విధానం మేలుకోవాలని నేర్పించడంలో అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఐసిడిఎస్ జిల్లా అధికారి లలిత కుమారి, సీడీపీవోలు జైరామ్ నాయక్, చంద్రకళ, సూపర్ వైజర్లు, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**– పటాన్చెరు పట్టణంలో పర్యటన**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయించడంతోపాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం డివిజన్ పరిధిలోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో స్థానిక కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించి చాలా ఏళ్లు గడిచిపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు కాలనీ వాసులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. అతి త్వరలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపడతామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రేవంత్ మెగా హీరో

-మొదటిపేజీ తరువాయి

పదకొండు గంటలు జైలులో ఉండి వస్తేనే ఇంతటి సానుభూతి కనిపిస్తే, ఇక ప్రాణం పోయిన కుటుంబానికి కనీసం ఓదార్పు లేకపోవడం సిగ్గు చేటు కాదా? అన్న ప్రశ్నకు టాలీవుడ్ లో ఎవరైనా సమాధానం ఇస్తారా? అంటే అదీ లేదు.సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తతడంతోనే అల్లు అరవింద్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. నిజానికి హీరో యిజం అంటే ఏంది? జనం వెంట నడవాలి. అంతే కాని జనాన్ని తొక్కుకుంటూ పరుగులు పెట్టడం కాదు. ఒక్క పుష్ప సినిమా బెనిఫిట్ షోతో జరిగిన మరణం ఇంతటితో ఆగిపోదు. డబ్బుల కోసం భవిష్యత్ లో కూడా ప్రీ రిలీజ్ ఫంక్షన్ల పేరుతో ఫ్యాన్స్ ను ఎక్కడినుంచో రప్పించి ఒక ఐదు నిమిషాలు మాట్లాడి ముద్దులు గాల్లో పెట్టేసి వెళ్లిపోతారు. కానీ దూర ప్రాంతం నుంచి బస్సుల్లో, లారీల్లో, వాహనాల్లో వచ్చి అనేక మంది ప్రమాదాల బారిన పడి మరణించినా వారికి పట్టదు. వారికి బాక్సాఫీస్ వద్ద కరెన్సీ నోట్లు కలెక్షన్ల రూపంలో కనిపించాలే తప్ప, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ఎవరు పట్టించుకోరు. ఒక స్టేట్ మెంట్ తో దులిపేసుకుపోవడం సినిమా ఇండస్ట్రీలో సర్వసాధారణమయింది.అందుకే రేవంత్ రెడ్డి అందులో ఏం తప్పులేదు. ఆయన నిజంగా మానవత్వంతో ఒక నేతగా జనం ముందు నిజమైన హీరోగా నిలిచాడనే చెప్పాలి. ఎందుకంటే టాలీవుడ్ తో పెట్టుకోవడం అంటే కొరివితో తల గోక్కోవడం అని ప్రతి రాజకీయ నాయకుడికి తెలుసు. కానీ రేవంత్ రెడ్డికి తన రాజకీయ భవిష్యత్ ను పక్కన పెట్టి ఆయన తీసుకున్న నిర్ణయం శభాష్ అని చెప్పాలి. సరిపోదు. ఆ గట్స్ కేవలం పాలిటిక్స్ లో కొందరికే ఉంటుంది. అటువంటి గుండె ధైర్యం ఉన్న నేతల్లో రేవంత్ ఒకరిగా నిలిచిపోతాడు. వెండితెర మీద చూసి ఎగిరి గంతేసే ఫ్యాన్స్ సంగతి పక్కన పెడితే సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకూ అంతా రేవంత్ రెడ్డి వెంటే ఉంటారు. అందుకే ఇక బెన్ ఫిట్ షో ఉండవు.. ధరల పెంచము అన్న రేవంత్ నిర్ణయానికి యావత్ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఫిదా అవుతున్నారు. శభాష్ రేవంత్.

మరో వైపు అల్లు అర్జున్ ఇంటి దగ్గర టెన్షన్ వాతావరణం నెలకుంది. ఆయన నివాసం ముందు ఓయూ జేఏసీ నిరసనకు దిగింది. ఇంట్లోకి వెళ్లి పూలకుండీలు పగలగొట్టారు నిరసనకారులు. కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు స్టూడెంట్స్. పుష్ప2 ప్రిమియర్ రోజు జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ సెక్యూరిటీ, నిరసనకారుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని.. నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలతో అల్లు అర్జున్ ఇంటి దగ్గర భద్రత పెంచారు పోలీసులు.సంధ్య థియేటర్ ఘటనపై మాటల యుద్ధం కొనసాగుతుండగా.. ఫ్యాన్స్‌కు కీలక సూచనలు చేశారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఫ్యాన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎవరినీ కించపరిచేలా పోస్టులు పెట్టకూడదని సూచించారు. కొన్ని రోజులుగా ఫ్యాన్స్ ముసుగులో ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నెగెటివ్ పోస్టులు పెట్టేవారికి దూరంగా ఉండాలని ఫ్యాన్స్‌కు సూచించారు అల్లు అర్జున్.

# దిశా, దశ లేకుండా కమలం,...

**హైదరాబాద్ :** శాసన సభ సమావేశాలు వాడి వేడిగా ముగిసాయి.. ఒకవైపు ప్రజాపాలనతో ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పక్క ప్రణాళికలతో పాచికలు కదుపుతోంది. మరోవైపు అందుకు భిన్నంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం కనిపిస్తోంది. ఒకరు తానా అంటే మరొకరు తందాన అన్నట్టుగా అసెంబ్లీ సమావేశాల్లో ఆ రెండు పార్టీలు చేసిన వ్యవహారాన్ని టీవీ సిరియల్‌ల్లా చూస్తూ ప్రజలు నవ్వుకుంటున్న పరిస్థితి. తెలంగాణ పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి మల్లగుల్లాలు పడుతుంది బీజేపీ అధిష్టానం. సమర్థుడైన నేత కోసం ఢిల్లీ పెద్దలు అన్వేషిస్తుంటే.. ఆ పార్టీకి ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు ఎవరి దారి వారిదన్నట్లు వ్యవహరిస్తూ.. బీఆర్ఎస్ తోకలని ముద్ర వేయించుకుంటున్నారు.ఆ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపిక అంశం రోజుకొక మలుపు తిరుగుతోంది. నిన్నటి దాక బీసీకి ఇస్తారా..? రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా.? ఏ సామాజిక వర్గానికి ఇస్తారు అనేది సస్పెన్స్ గా ఉండేది. కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తుంటే .. అధిష్టానం లైన్ దాటకుండా మత ప్రాతిపదికన ఉన్న నేతలనే అధ్యక్ష పదవి కోసం ఎంపిక చేస్తారన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలలో అధ్యక్ష ఎంపికపై కేవలం కొంత మంది ఎమ్మెల్యేల అభిప్రాయం మాత్రమే తీసుకున్నారంట. అందులో ప్రధానంగా పైడి రాకేష్ రెడ్డి, రాజసింగ్‌లకు మాత్రమే అధిష్టానం అధ్యక్ష పదవి ఆఫర్ ఇచ్చిందంట. కీలకమైన పార్టీ అధ్యక్ష పదవిపై మిగతా ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకోకపోడం పార్టీలో హాట్ హాట్ టాపిక్‌గా మారింది.అధిష్టానం కేవలం పైడీ రాకేష్ రెడ్డి, రాజాసింగ్ ల అభిప్రాయాలు మాత్రమే వారికి పదవి ప్రతిపాదన పెట్టిన సందర్భంగా పార్టీ పెద్దలకి, వారికి మధ్య చర్చ జరిగిందంటున్నారు. పైడి రాకేష్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి అధిష్టానం ఆఫర్ చేస్తే.. ఆయన నిరాకరించారంట. అధ్యక్ష పదవి ఇస్తానంటే కేవలం మూడు జిల్లాలకే ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వాలని అడిగారంట. అదే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అధ్యక్షులు ఎవరో తేలిపోయిందని,



సంక్రాంతి తరువాత కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని .. రాష్ట్రంలో పార్టీ చాలా బలహీనంగా ఉందని.. పార్టీ బలోపేతం కావల్సిన అవసరం ఉందని.. అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాలకు ఇన్చార్జ్‌గా ఇవ్వమని అధిష్టానాన్ని అడిగానని పైడి రాకేష్‌రెడ్డి అంటున్నారంట.అధిష్టానానికి పైడి రాకేష్‌రెడ్డి చేసిన ప్రతిపాదన తెలియడంతో పార్టీ వర్గాలు ఆయనపై గుర్రుగా ఉన్నాయి. అంతేకాదు అధ్యక్ష పీఠం ఎక్కేవారు మత మీటర్ లేకుండా కిలో మీటర్ కూడా నడవలేని నేతల కోసమే అధిష్టానం వేతుకుందా? అనే డైలమాలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. అయితే మరోవైపు పైడి రాకేష్ రెడ్డి ఏంటి, అధిష్టానం ఆయనకు అధ్యక్ష పదవి ఆఫర్ చేయడమేంటి?..ఆయన వద్దనడమెంటి? ఎవరి పాటికి వారు అధ్యక్ష పదవి, పార్టీ బలహీనతల గురించి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతుండటంపై రాష్ట్ర నాయకత్వం గుర్రుగా ఉందంట. ఏదేమనా నిజంగా అధిష్టానం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకే ప్రెసిడెంట్ పోస్టు ఆఫర్ ఇచ్చి ఉంటే.. రాకేష్‌రెడ్డి వద్దనడంతో.. రాజాసింగ్ కొత్త అధ్యక్షుడవుతారా? అన్నది పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.మొత్తం ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు అటూ అసెంబ్లీలో, ఇటూ మీడియా ముందు ఎవరు, ఎప్పుడు, ఏం మాట్లాడుతున్నారో తెలియక ? ఇటు సొంత పార్టీతో పాటు, అటూ అధికార, విపక్ష పార్టీల్లో నవ్వుల పాలు అవుతున్నారనే టాక్ బలంగా వినిపిస్తుంది. మరి తెలంగాణలో అధికారంపై బోల్డు ఆశలు పెట్టుకున్న ఢిల్లీ కమలనాథులు ఇక్కడ నేతలను ఎప్పటికి? ఎలా? గాడిలో పెడతారో చూడాలి

# గజానికి 81 వేలు,...

**హైదరాబాద్ :** నగరంలో మెట్రో రైలు నిర్మాణానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే.. మెట్రో మార్గాలను నిర్ణయించగా, అక్కడ సేకరించనున్న ఆస్తులకు సంబంధించిన ఆస్తులకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో మార్గంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోనున్న ఆస్తులకు చెల్లించాల్సిన పరిహారంపై హైదరాబాద్ కలెక్టర్ నిర్ణయం ప్రకటించారు. దీంతో.. మెట్రో మార్గంలో నిర్మాణాలకు మరో ముందడుగు పడినట్లు అయ్యింది.ఓల్డ్ సిటీలో మెట్రో మార్గంలో రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ వేగవంతం అయిందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, హెచ్ ఏ ఎం ఎల్ అధికారులు ప్రభావిత ఆస్తుల యజమానులతో పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారని తెలిపారు. తదనుగుణంగా.. సేకరించే ఆస్తుల నష్టపరిహారం చదరపు గజానికి రూ.81,000/- గా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు.. ఆస్తులకు చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు.ఫేజ్-2లో భాగంగా.. కారిడార్ ఎఎ- ఎమ్ జీబీఎస్ నుంచి చంద్రాయణ్ గుట్ట వరకు 800 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని తెలిపిన అధికారులు.. వాటిని సేకరించేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. సంబంధిత ఆస్తుల యజమానులతో చర్చలు జరిపి ఒక చదరపు గజానికి రు.81,000/- మేర చెల్లింపులు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే.. చాలా మంది ఈ ఒప్పందానికి అంగీకరించారని తెలిపిన అధికారులు.. వారంతా మెట్రో భవన్, రసూల్ పురా, బేగంపేట్ లోని కార్యాలయాలకు వెళ్లి అంగీకార పత్రాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.



యజమానుల అంగీకారం తర్వాత పదిరోజుల్లోనే నష్టపరిహారాన్ని చెక్కు రూపంలో అందిస్తామని తెలిపారు.మిగిలిన ఆస్తుల యజమానులు కూడా వీలైనంత త్వరలో తమ అంగీకార పత్రాలను ఊంఓఒ కార్యాలయానికి అందజేస్తే వారికి కూడా నష్టపరిహారాన్ని చెక్కుల ద్వారా చెల్లిస్తామని ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో మెట్రో విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టాలని ధృడ నిశ్చయంతో ఉన్నారని అందుకు అనుగుణంగా పాత నగరంలో భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నామని తెలిపారు.మెట్రో ప్రయాణికుల కోసం ప్రత్యేక ధరలతో ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందించడానికి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్‌తో.. రాపిడో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా లక్ష్యంగా తాము చేస్తున్న ప్రయత్నాలలో ఇదొక ముఖ్యమైన చొరవ అని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ప్రయాణీకులను తమ గమ్యాలకు చేర్చే రాపిడో లాంటి వాహన సేవలు మహిళలకు కూడా తగు ప్రాధాన్యత కల్పించి, వారిని కూడా పైలట్ లుగా భాగస్వామ్యులయ్యేలా కృషి చేయాలని సూచించారు. దీని వల్ల మహిళలలో భద్రత భావం పెరుగుతుందని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

## 30న తెలంగాణ కేబినెట్ భేటీ



**హైదరాబాద్ :** ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధం

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో ఇవాళ(సోమవారం)ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు.ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభీష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదు




-మొదటిపేజీ తరువాయి

సినీ పరిశ్రమ విషయంలో సానుకూల దృక్పథంతో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనపై ప్రతినిత్యం ఆరా తీస్తున్నారన్నారు. శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్ధిస్తున్నట్లుగా కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి తెలిపారు.

“సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం నిశితంగా పరిశీలించింది. ఈ విషయాన్ని రాజకీయం చేయడం మానుకోవాలి. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడం, దూషించడం సరికాదు. ఇళ్లపై దాడులకు పాల్పడితే చర్యలు తప్పవు. సినీ పరిశ్రమను అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకెళ్తాము. బండి సంజయ్, కిషన్ రెడ్డి, కేటీఆర్?లు ఈ అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారు. రేవతి కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని పూడ్చలేము. బాలుడు శ్రీ తేజ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలి. శ్రీ తేజ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది.. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది”

## గాంధీ భవన్‌కు అల్లు అర్జున్ మామ

-మొదటిపేజీ తరువాయి

వాస్తవాలు తెలియలాని సీఎం అసెంబ్లీలో మాట్లాడారు : మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్న దానిపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను బీజేపీ జాతీయ నేతల నుంచి రాష్ట్ర నేతల వరకు ప్రొలాంగ్ చేస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. యూపీలో స్వామీజీ ప్రోగ్రాం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 100మంది చనిపోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందిందని తెలిపారు. ఫిల్మ్ ఇండస్ట్రీకి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని వాస్తవాలు ప్రజలకు తెలియాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని పేర్కొన్నారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. బండి సంజయ్, పురందేశ్వరి, అశ్విని వైష్ణవ్, లక్ష్మణ్ పీఎం రిలీఫ్ ఫండ్స్ నుంచి రూ.కోటి బాధిత కుటుంబానికి ఎందుకు ఇప్పించలేదని నిలదీశారు.

## మరో శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం.. ఏంటంటే..

**వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు**

**భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ**

**హనుమకొండ :** నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

**ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి...**

సిద్దిపేట జిల్లా : మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.